ప్రజాశక్తి

ఆదివారం 8 అక్టోబర్ 2023

విజయనగరం

టెన్నికాయిట్ ప్రపంచకప్‌లో
సత్తాచాటిన మౌనిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

దక్షిణాఫ్రికాలో జరిగిన ఐదవ ప్రపంచ కప్ టెన్ని కాయిట్ గర్ల్స్ డబుల్ లో ఇండియా తరపున ఆడిన ఆంధ్రప్రదేశ్ చెందిన హేమా మాధురి, ఆర్.మౌనిక మూడోస్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్ సాధించిన ఇద్దరు క్రీడాకారిణిల్లో విజయనగరం కెఎల్ పురానకి చెందిన రెడ్డి మౌనిక డబుల్స్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. టీమ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. విజయనగరం ఖ్యాతిని మరో సారి ప్రపంచ స్థాయిలో మౌనిక చాటి చెప్పింది.



బ్రాంజ్ మెడల్ సాధించిన మౌనిక

లంకాపట్నం యుపిహెచ్‌సి వద్ద నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు, సిఐటియు నాయకులు

ఆశా కార్యకర్త కృపమ్మ కుటుంబానికి
న్యాయం చేయాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్
- గుంకలాం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నల్ల రిబ్బన్లతో నిరసన
- లంకాపట్నం యుపిహెచ్‌సి వద్ద ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గుంటూరు జిల్లా తాడేపల్లిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మరణించిన ఆశా వర్కర్ కృపమ్మ కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సహాయం అందజేసి న్యాయం చేయాలని, ఆశా వర్కర్లందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్లు ఆందోళనలు చేపట్టారు. విజయనగరం రూరల్ గుంకలాం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వద్ద ఆశా వర్కర్లు నల్ల రిబ్బన్లతో నిరసన తెలియజేసి విధులకు హాజరయ్యారు. విజయనగరం అర్బన్ హెల్త్ సెంటర్ లంకా పట్నం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొత్స సుధారాణి, సిఐటియు నగర అధ్యక్షులు ఎ. జగన్మోహన్‌రావువు మాట్లాడుతూ ఆశా వర్కర్ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మరణిస్తే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరడం నేరమా అని ప్రశ్నించారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మిని అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తీవ్ర పని ఒత్తిడితో ఆశ వర్కర్ల గుండెలు పగిలిపోతున్నాయని, పిట్టల్లా రాలిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికీ వైద్య సేవలు అందించే ఆశా వర్కర్లకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అందరికీ 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కపమ్మకు రూ.50 లక్షలు చెల్లించేంతవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, మహాలక్ష్మి, పైడితల్లి, గౌస్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అండర్-19 వన్డే టోర్నమెంట్

ఎసిఎ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆదేశాల మేరకు ఈనెల 8 నుంచి 16వరకు స్థానిక విజ్జి క్రికెట్ మైదానంలో అండర్ 19 వన్డే క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్ రెడ్డి తెలిపారు. విజ్జి క్రికెట్ మైదానంలో నూతనంగా నిర్మించిన క్రీడాకారుల రెస్ట్ రూం, స్కోర్ బోర్డు రూం, ఎంపైర్ల రూములను ప్రారంబించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మొత్తం ఆరు రాష్ట్రాలకు చెందిన అండర్ 19 బాలికలు ఈ టోర్నమెంట్ లో పాల్గొనున్నారని తెలిపారు. వాటిలో మధ్యప్రదేశ్, కేరళ, మిజోరాం, బీహార్, బరోడా, అస్సాం జట్లు పాల్గొంటాయని తెలిపారు. రానున్న కాలంలో మన ఆంధ్ర ప్రదేశ్‌లో క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కషి చేయడం జరుగుతుందని తెలిపారు. విజయనగరం, విశాఖకు మధ్యలో త్వరలో 50వేల మంది ప్రజలు మ్యాచ్ ను చూసేందుకు అనుగుణంగా అంతర్జాతీయ క్రికెట్ మైదానం నిర్మాణం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్‌రాజు మాట్లాడుతూ జిల్లాలో క్రికెట్ మైదానాలు అభివద్ధికి,అన్ని వసతులు ఏర్పాటు మంచి సహకారం ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. క్రికెట్ అసోసియేషన్ సభ్యులు,సెలక్టర్లు పాల్గొన్నారు.

కబడ్డీ రాష్ట్ర పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అండర్ 19 జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు స్థానిక రాజీవ్ గాంధీ క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా శనివారం జరిగాయి. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 360 మంది వరకు క్రీడాకారులు హాజరయ్యారు. వారి మధ్య ఎంపిక పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా రాష్ట్ర పోటీలకు జిల్లా బాల, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి పివిఎల్ఎన్ కృష్ణ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఈ నెల 22 తేదీ నుంచి 24వరకు జరిగే రాష్ట్ర పోటీలకు జట్లను పంపిస్తామన్నారు.

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం : బొత్స

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల సందర్శన
- నిర్వహణా లోపాలపై మంత్రి ఆగ్రహం

ప్రజాశక్తి-గజపతినగరం, బొండపల్లి

రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనికోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల చెంతనే స్పెషలిస్టు వైద్యుల సేవలను అందిస్తున్నామని చెప్పారు. బొండపల్లి మండలం కనిమెరక గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మంత్రి బొత్స సందర్శించారు. ఒపి రిజిస్ట్రేషన్, డాక్టర్ల తనిఖీ గదులు, మందుల కౌంటర్ తదితర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి, వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని శిబిరాలకు రప్పించి వైద్యం, మందులను అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి తదుపరి పరీక్షల కోసం పెద్దాసుపత్రికి పంపించి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. హెల్త్ ప్రొఫైల్ ఆధారంగానే వారికి జీవితాంతం వైద్యం అందిస్తామని తెలిపారు. అనంతరం వృద్ధులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్ దుర్గాప్రసాద రావు, ఎంపిపి సిహెచ్ చల్లంనాయుడు, వైస్ ఎంపిపి జి.ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బివి ప్రభూజి, తాహశీల్దార్ ప్రసాదరావు, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, సర్పంచులు ఎస్.ఆదినారాయణ, నడుపూరు భాస్కర్ నాయుడు, బి.ఈశ్వరరావు, ఎం.పైడిపు నాయుడు, పార్టీ నాయకులు ప్రభూజిరాజు, బొద్దల చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణా లోపాలపై మంత్రి ఆగ్రహం

గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ అకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వహణా లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా న రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. రోగులకు హెల్త్ ప్రొఫైల్‌తోపాటు, సురక్ష సంచులను పంపిణీ చేయకపోవడంపై మండి పడ్డారు. కార్యక్రమంలో నిర్ధేశిత ప్రక్రియను పాటించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని



వైద్య శిబిరంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

తాశిల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం పట్ల చిత్తశుద్ధి, మానవతా భావం అవసరమని అన్నారు. నిర్లిప్తతను విడిచిపెట్టి, అంకితభావాన్ని చూపాలని, బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎంపిపి బెల్లాన జ్ఞానదర్శిని, జెడ్‌పిటిసి గార తవుడు, మండల ప్రత్యేకాధికారి రమేష్, తాహశీల్దార్ అరుణకుమారి, ఎంపిడిఒ కిషోర్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసిలు కళావతి, రాగలత, కార్యదర్శి జనార్ధన్, వైసిపి నాయకులు మండలి సురేష్ తదితరులు పాల్గొన్నారు. రోగులకు స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ అనూష, డాక్టర్ సాయికష్ణారెడ్డి, పిహెచ్‌సి వైద్యులు తనూజరాయ్, సుష్మిత వైద్యసేవలను అందించారు.

ఇఇ కృష్ణమూర్తికి ఎస్ఇగా ఉద్యోగోన్నతి

- శ్రీకాకుళం బదిలీ
- ఇఇగా పూడి హరి నియామకం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం సర్కిల్ ఎపిఇపిడిసిఎల్ ఇఇ నాగిరెడ్డి కృష్ణమూర్తి కి ఎస్ఇ గా ఉద్యోగోన్నతి లభించింది. శ్రీకాకుళం ఎస్ఇగా నియమిస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఇఇగా బొబ్బిలి డిఇగా ఉన్న పూడి హరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం విద్యుత్తు భవన్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఇ మువ్వల లక్ష్మణరావు మాట్లాడుతూ 2019లో ఇఇ గా బాధ్యతలు చేపట్టిన నుంచి నిరంతరం అంకితభావంతో పని చేశారని కొనియాడారు. శాఖ పరమైన విధులు నిర్వహించడంలో ఆయన రోల్ మోడల్ గా నిలిచారన్నారు. ఇంజినీర్ గా ఉంటూ సాంస్కృతిక రంగంలో ఆయనకు ఉన్న ప్రతిభ అందరికీ స్ఫూర్తి అన్నారు.మరింత కష్టపడి పని చేసి విద్యుత్ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాక్షించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పైడితల్లి జాతరకు రహదారి పనులు పూర్తి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పైడితల్లమ్మ జాతర సమయానికల్లా నగరంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. శనివారం ట్యాంక్‌బండ్ రోడ్డు పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఆరు లైన్ల విస్తీర్ణంతో మయూరి జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పైడితల్లమ్మ పండగ నాటికి ఎస్‌బిటి రోడ్డు, అయ్యన్నపేట రోడ్డు, మయూరి రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే అంబటి సత్రం నుంచి కొత్తపేట రహదారికి టెండర్లు ప్రక్రియను కూడా చేపట్టనున్నట్లు చెప్పారు. మయూరి నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు విస్తరిస్తున్న రహదారి పనుల మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, వైసిపి నాయకులు జివి రంగారావు, బి.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోలగట్ల

పాలనపై ఇంటింటికీ వివరించండి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన అన్ని వర్గాలూ మెచ్చేలా సాగుతోందని ఇంటింటికీ వివరించాలని కార్యకర్తలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ వద్ద వైసిపి కార్యాలయంలో క్లస్టర్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ నెల 11 నుంచి నెల రోజులపాటు చేపట్టనున్న 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమంలో భాగగా ఇంటింటికీ వెళ్లి గత టిడిపి ప్రభుత్వానికి, ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలును ముఖ్యమంత్రి జగన్ ఏనాడూ ఆపలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు. క్లస్టర్ అధ్యక్షులు, జోనల్ ఇన్చార్జిలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

కేంద్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం ప్రవేశ పెట్టిందని, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ బ్యాంకు విజయనగరం శాఖ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో చెల్లూరులో రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ అంబ్రాయిడింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం వెలుగుశాఖ ద్వారా అమలు చేస్తుందని, స్వయం సహాయక సంఘాల్లో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన యూనిట్లు 35 శాతం రాయితీపై మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్య ప్రదర్శనలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం కోట

విజయనగరం ఉత్సవాలు సందర్భంగా ఈనెల 29, 30 తేదీలలో ఆనంద గజపతి ఆడిటోరియంలో నిర్వహించే శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహారాజా సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈనెల 10వ తేదీ లోగా సంగీత కళాశాల ప్రిన్సిపాల్ వారికి అందేలా పంపాలని తెలిపారు.

మానసిక ఆరోగ్యంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-విజయనగరం

ప్రతీ ఒక్కరూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ఎస్‌పి దీపికా పాటిల్ సూచించారు. అక్టోబరు 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా, స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి జెఎన్‌టియు జంక్షన్ వరకు అవగాహనా నడకను శనివారం నిర్వహించారు. అక్కడ మానవహారాన్ని ప్రదర్శించి, మానసిక ఆరోగ్య ఆవశ్యకతపై నినాదాలు చేశారు. ఎస్‌పి దీపిక మాట్లాడుతూ, మానసికంగా ప్రతీ ఒక్కరూ ధృడంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, మానసిక విభాగాధిపతి డాక్టర్ బిజెపి మల్లిక, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌పి ఎం.దీపిక

మంత్రి బొత్సకు జర్నలిస్టుల వినతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణకు జాప్ నాయకులు వినతి నిచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెనువెంటనే ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తూ గృహ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు సిద్ధం చేస్తుందని మంత్రి తెలిపారు.ప్రెస్ అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటుకు ఆదేశాలు ఇస్తామన్నారు. కరోనా సమయంలో మతి చెందిన జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని జర్నలిస్టులు కోరారు. వినతినిచ్చిన వారిలో జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అవనాపు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు మానాపురం రవిచంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి దీనపల్లి పరశురాం, గౌరీశంకర్, యాగంటి ఆదినారాయణ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు కోసం త్వరలో పాదయాత్ర : బేబినాయన

ప్రజాశక్తి -బొబ్బిలి

బొబ్బిలి-రామభద్రపురం రోడ్డు బాగు చేయాలని త్వరలో పాదయాత్ర చేస్తామని టిడిపి నాయకులు బేబినాయన చెప్పారు. కోటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొబ్బిలి రామభద్రపురం రోడ్డు అధ్వాన్నంగా మారిందన్నారు. రోడ్డుపై గోతులు ఏర్పడడంతో గతేడాది కర్రి రాకేష్ మృత్యువాత పడ్డారని, నాలుగు రోజులు క్రితం పారాది గ్రామానికి చెందిన పేకేటి ధర్మతేజ దుర్మరణం చెందాడని తెలిపారు. రోడ్డు బాగోకపోవడంతో జరుగుతున్న ప్రమాదలలో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. . రోడ్డుపై గోతులను పూడ్చేందుకు నిధులు లేకపోవడం అన్యాయమన్నారు. నూతనంగా రోడ్డు వేయాలని బొబ్బిలి నుంచి రామభద్రపురం పాదయాత్ర చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా పాదయాత్ర చేస్తామన్నారు. మెట్టవలస వద్ద కల్వర్టు పాడైపోవడంతో వర్షాలు కురిస్తే రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఒడిషా ప్రభుత్వం చేసిన అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోతే ఆర్ అండ్ బి అధికారులు ఏమి చేస్తారని ప్రశ్నించారు. మంత్రులు, కలెక్టర్లు, జడ్జిలు తిరుగుతున్న రోడ్డుకు మోక్షం కలగకపోవడం సిగ్గుచేటన్నారు. రాజకీయాలకు అతీతంగా పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తనపై వైసిపి నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం తప్ప మరేమీ లేదన్నారు. అభివృద్ధిలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వ్యక్తిగత విమర్శలతో తన ప్రతిష్ట పెరుగుతుందన్నారు. పాదయాత్రకు పోలీసులు సహకరించాలని కోరారు. ఆయనతో బి.త్రినాధ, బి.తవిటినాయుడు, వి.నాగరాజు ఉన్నారు.

వ్యవస్థలను మేనేజ్ చేసే ఘనుడు చంద్రబాబే

వైసిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వ్యవస్థలను మేనేజ్ చేసే గుణం చంద్రబాబునాయుడిదేనని వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జెడ్‌పి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజలు ఆరోగ్యం మెరుగుపడేలా సురక్ష కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ క్యాంప్ లు నెలాఖరు వరకు కొనసాగుతాయని తెలిపారు. 105 రకాలు మందులను, అనేక టెస్టులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. వైసిపి రాష్ట్ర స్థాయిలో ప్రతినిధుల సభను ఈనెల9న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించబోతున్నామన్నారు. జిల్లా నుంచి 300 మందిని పార్టీ గుర్తించి సభకు ఆహ్వానించిందన్నారు. పార్టీ గుర్తించిన ప్రతీ ఒక్కరు ఈ సభ కి హాజరుకావాలి అని విజ్ఞప్తి చేశారు. రానివారు ఎటువంటి నిరాశ చెందాల్సిన అవసరం లేదని, జిల్లా స్థాయిలో తర్వాత ప్రతినిధులు సభ జరుగుతుందని తెలిపారు. టిడిపి నాయకులు లోకేష్ మాట్లాడుతూ వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును అరెస్ట్ చేశామని చెప్పడం హాస్య స్పదంగా ఉందన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసే ఘనుడు చంద్రబాబేనని అన్నారు.సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

విశాఖ రాజధానితో పారిశ్రామిక అభివృద్ధి

క్రెడాయ్ ప్రాపర్టీ షో బ్రోచర్ ఆవిష్కరణలో కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విశాఖ పరిపాలన రాజధానితో అధికంగా పెట్టుబడులు వస్తాయని, పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నవంబర్ 26, 27, 28వ తేదీల్లో స్థానిక లీ ప్యారడైజ్ లో జరగనున్న క్రెడాయ్ విజయనగరం ఛాప్టర్ వారి నాలుగో ప్రాపర్టీ ఎక్స్‌పోకు సంబంధించిన బ్రోచర్లను శనివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కోలగట్ల..మీడియాతో మాట్లాడారు. విజయనగరం సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం రావడం వల్ల ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం నగరంలో అపార్ట్మెంట్ కల్చర్ పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగా మంచి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వివిధ సంస్థలు ఒకే వేదిక మీదకు వచ్చే ఎక్స్‌పో- 23 వంద శాతం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రెడాయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోస్, జిల్లా చైర్మన్ పార్థసారథి, అధ్యక్షులు సూర్యనారాయణ రాజు, కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శృతి మించుతున్న సురక్ష

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జనన్న ఆరోగ్య సురక్షపై అధికార పార్టీ ప్రచారం కాస్తా శృతి మించిపోతోంది. ఈ పథకం మంచిదే. కానీ, ప్రభుత్వం, వైసిపి పెద్దలు చేస్తున్న ప్రచారార్భాటం అంతా ఇంతాకాదు. మాటలు కోటలు దాటుతున్నా ఆచరణ గడప దాటనట్టుగా అమలు తీరు ఉందని పలువురు మండిపడుతున్నారు. విద్య, వైద్యారోగ్యం, ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రభుత్వ బాధ్యత. ఇటువంటి పరిస్థితుల్లో కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ లేని కుటుంబాలే కొకొల్లలుగా ఉన్నాయి. ఈనేపథ్యంలో అందరికీ ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం మంచిదే. కానీ, నిర్వహించే తీరు మాత్రం ఇలా కాదని జనం పెదవి విరుస్తున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రభుత్వ వైద్యమంటే శాశ్వతమైన వైద్యారోగ్య సేవలు మెరుగుపర్చాలి.అందుకోసం ప్రభుత్వ ఆసుపత్రులను, అందులో సదుపాయాలు మెగరుపర్చాలి. వైద్యపరికరాలు, అన్ని రకాల మందులు సమకూర్చాలి. ముఖ్యంగా వైద్యారోగ్యసేవలకు క్షేత్ర స్థాయిలో ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉంటున్న ఆశా వర్కర్లకు తగిన పారితోషికం లేదా జీతభత్యాలు ఇవ్వాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం మైదాన ప్రాంతంలో ప్రతి 25వేల జనాభాకు, గిరిజన ప్రాంతంలో ప్రతి 10వేల జనాభాకు ఒక పిహెచ్‌సి చొప్పున ఉండాలి. మైదాన ప్రాంతంలో ప్రతి 5వేల జనాభాకు, గిరిన ప్రాంతంలో 2వేల జనాభాకు ఒకొక్కటి చొప్పున సబ్-సెంటర్లు ఉండాలి. విజయనగరం జిల్లాలో 2011 లెక్కల ప్రకారం సుమారు 20లక్షల జనాభా ఉంది. ఇందులో మైదాన ప్రాంతంలో 19.50లక్షలు, గిరిజన ప్రాంతంలో 50వేల జనాభా ఉంది. ఈ లెక్కన ఒక్క మైదాన ప్రాంతంలో 78 పిహెచ్‌సిలు, 390 సబ్-సెంటర్లు, గిరిజన ప్రాంతంలో 5పిహెచ్‌లు, 25 సబ్ -సెంటర్లు ఉండాల్సినప్పటికీ మైదాన, గిరిజన ప్రాంతం కలుపుకుని మొత్తంగా 48పిహెచ్‌సిలు, 452 సబ్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. సబ్-సెంటర్ల సంఖ్య కాస్త సరిపోయినప్పటికీ కీలక వైద్యసేవలందే పిహెచ్‌సిలు సగానికి సగం మాత్రమే ఉన్నాయి. దీన్ని బట్టి మైదాన ప్రాంతంలో ప్రతి 50వేల

మందికి ఒక డాక్టర్ మాత్రమే ఉన్నారు. బాడంగి మండలంలో మొత్తం 25పంచాయతీల పరిధిలో 32 గ్రామాలు ఉన్నాయి. వీటన్నిటికీ ఒకే ఒక్క వాడాడ పిహెచ్ ఆధారం. దీంతో, వైద్య బృందాలు కేవలం విలేజ్ క్లినిక్ కేంద్రాలుగావున్న 18 గ్రామాల్లో మాత్రమే సేవలందిస్తున్నాయి. ఈ మండలంలోని పూడివలస, పింద్రింగివలస, చినవాడాడ, మల్లంపేట, అచ్చియ్యపేట, లక్ష్మీపురం, హరిజన పాల్తేరు గ్రామాలకు చెందిన రోగులు సంబంధిత విలేజ్ క్లినిక్‌కి వెళ్లాలంటే కనీసం మూడు నుంచి నాలుగు కిలోమీటర్లు వెళ్లాల్సి వుంటుంది. కేవలం బాడంగి మండలంలోనే కాదు. దాదాపు ఎక్కువ చోట్ల ఇటువంటి పరిస్థితి ఉంది. దీంతో, క్షేత్ర స్థాయిలో కీలక సేవలందించడం భారంగా మారుతోందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు క్లినిక్ భవనాలు కూడా పూర్తి కాకపోవడంతో పరాయి పంచల్లోనూ, ఆ అవకాశమూ లేని చోట ఆరు బయట మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మందులు, వైద్యపరీక్షలకు అవసరమైన పరికరాలు సమకూర్చడంతో పాటు అందుకను గుణంగా వైద్యులు, ఇతర సిబ్బందిని సన్నద్ధం చేయాల్సి వుంది. ఇటువంటివేవీ పట్టించుకోకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల మాదిరిగా వైద్యశిబిరాలు నిర్వహించి దేశానికే ఆదర్శమని ఊదరగొడితే ప్రజలు నమ్మేదెలా?. అలాగని వైద్యశిబిరాలు నిర్వహించడం తక్కువ చేసి చూడలేం. ఆసుపత్రి వరకు వెళ్లలేనివారు గ్రామంలోనే ఆరోగ్య తనిఖీలు చేసుకోవచ్చు. వైద్య శిబిరాలకు అపూర్వ స్పందన అంటూ ప్రచారమే కాస్త ఆశ్యర్యానికి, అపహాస్యానికి గురిచేస్తోందని జనం మాట్లాడుకుంటున్నారు. వైద్య శిబిరాల్లో ప్రజాప్రతినిధుల ప్రసంగాలు, మాటలు చూస్తే, ఇప్పటి వరకు తల్లిదండ్రులను కొడుకు, కోడలు ఏమాత్రం పట్టించు కోనట్టు, ప్రభుత్వం మాత్రమే పట్టించుకున్నట్టుగా ఉన్నాయి. ఇటీవల ఓ గ్రామంలో కళ్ల జోళ్లు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఓ వృద్ధుడితో మాట్లాడిన తీరు ఇందుకు మచ్చుతునకగా జనం చెప్పుకుంటున్నారు. 'ఈ కళ్లద్దాలు ఎవరిచ్చారు? ఎవరిచ్చారు? ఆ... జగనన్న ఇచ్చాడు, మీ కొడుకో కోడలో ఇవ్వలేదు' అంటూ ముక్తాయించి చెప్పడం పట్ల హవ్వ అంటూ జనం ముక్కున వేళ్లేసుకుంటున్నారు. సాక్షాత్తు సర్వజన ఆసుపత్రిలో కనీసం థైరాయిడ్ టెస్టులే నిర్వహించలేని వారు ఏడాదికో, నెలకో వైద్య శిబిరం నిర్వహిస్తే సరిపోతుందా? అని ప్రశ్నిస్తున్నారు. ఇదంతా ఎన్నికలు దగ్గరపడుతున్న వేల ప్రజల్లో తలలో నాలుకగా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నమేనని, దీన్ని ప్రజలు ఎంత వరకు విశ్వశిస్తారో వేచి చూడాల్సిందేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ డివిజి శంకర్రావు

సురక్షలో ఎస్‌టి కమిషన్ చైర్మన్ సేవలు

ప్రజాశక్తి-విజయనగరం

మెంటాడ మండలం జక్కువ లో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర రావు సందర్శించారు. స్వతహాగా వైద్యులు అయినందున పలువురికి ఆరోగ్య పరీక్షలు చేశారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలను అందజేశారు.అంతకుముందు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో పలువురు జిల్లా అధికారులతో సమావేశం అయ్యారు. ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులపై వివరాలు అడిగారు. అనంతరం ప్రజల నుండి వినతులు స్వీకరించారు. గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్‌పి దీపిక చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు.

గ్రూప్ ఫెస్ట్‌కు మున్నా స్కూల్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ ఏడాది నవంబర్ 18,19 తేదీలలో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగే ఇంటర్నేషనల్ గ్రూప్ ఫెస్ట్‌కు విజయనగరం మున్నా మైఖేల్ డ్యాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఆ అకాడమీ నిర్వాహకుడు మున్న శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వంశిక సింగ్, దర్శన్ సురానా, మల్లిరెడ్డి ప్రదీప్ కుమార్ భారతదేశానికి విజయనగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. వంశిక సింగ్ బిటెక్ చదువుతుండగా మిగతా విద్యార్థులు వైజాగ్ ఇంటర్నేషనల్, భాష్యం స్కూల్ లో చదువుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ డాన్స్ గ్రాండ్ ఫినాలేకు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు ఇకెవైసి తప్పనిసరి

కొత్తవలస : రైతులు పంట రుణాలు పొందడానికి ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని ఎఒ మాధురి శర్మ తెలిపారు. శనివారం మునిసిరం రైతు భరోసా కేంద్రంలో జరుగుతున్న ఇపంట, ఇకెవైసి ప్రక్రియ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 5,275 ఎకరాలలో వ్యవసాయ ఉద్యాన పంటల సాగు అవుతున్నాయని దీనికి సంబంధించి ఈ పంట నమోదు చేశామని, ఇంకా రైతులు ఇకెవైసి చేయించుకోవాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం 60శాతం వరకు ఇకెవైసి పూర్తయిందన్నారు. ఇంకా చేయించుకోని వాళ్లు ఇకెవైసి చేయించుకోవాలని ఈ నెల 9న గడువు పూర్తవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కాంచన, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

వేపాడ: మండలంలోని బాణాది ఎంపిపి పాఠశాల, బల్లంకి ఆదర్శ పాఠశాలను ఎంఇఒ పి.బాల భాస్కరరావు శనివారం పరిశీలించారు. రీడింగ్ బుక్స్, రైటింగ్ బుక్స్, మ్యాథ్ బుక్స్‌ను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

ఆరోగ్య ఉపకేంద్రాలు ప్రారంభం

తెర్లాం: మండలంలోని నందబలగ, నందిగాం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాలను శనివారం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక ఆరోగ్య ఉప కేంద్రం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యవసర చికిత్స కోసం దూర ప్రాంతాల్లో ఉన్న కార్పొరేషన్ హాస్పిటల్‌కి వెళ్లే పని లేకుండా ఇప్పటివరకు ఇబ్బంది లేకుండా ఈ ఉపకేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు, ఎంపిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కూనాయవలసలో గ్రామసభ

తెర్లాం: మండలంలోని కూనాయవలస పంచాయతీలో ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, సర్పంచ్ విజయబాబు ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో గ్రామ పంచాయతీ ఆదాయ వనరులు, జమలు ఖర్చులు, నవరత్నాల్లో భాగంగా ఉన్న సంక్షేమ పథకాలు, రాబోయే కాలంలో గ్రామ పంచాయతీలో నిర్వహించే అభివృద్ధి పనులు గురించి చర్చించారు. 2024-25 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏ పనులు చేయాలి, ఏ పనులు గుర్తించాలి అనే విషయాలు మీద చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మెరుగైన పరిపాలన అందిస్తాం : జనసేన

భోగాపురం: రాష్ట్ర ప్రజలకు మెరుగైన పరిపాలన కావాలంటే అది జనసేనతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు లోకం మాధవి అన్నారు. మన ఊరిలో జనవాణి కార్యక్రమాన్ని మండలంలోని గూడెపువలస గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ ఎంత అవసరమో వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, నాయకులు పళ్ల రాంబాబు, పల్లంట్ల జగదీష్, సిరుగుడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ ఎబి స్విచ్ మరమ్మతులు

తెర్లాం: మండలంలోని పెరుమాళి గ్రామంలో ఎలక్ట్రికల్ ఎబి స్విచ్ మరమ్మతు పనులను శనివారం ఎఇ జోగినాయుడు ఆధ్వర్యంలో లైన్ ఇన్‌స్పెక్టర్ బోగి సూరి, అసిస్టెంట్ లైన్‌మెన్ శ్రీను, జూనియర్ లైన్‌మెన్ రాంబాబు చేశారు. నాలుగు నెలల నుండి ఈ లైన్ డైరెక్ట్ అవడం వల్ల కరెంటు ఉన్నది లేనిది తెలియకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని అందుకే త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించామని ఎఇ తెలిపారు.

కషాయాల తయారీపై అవగాహన

పూసపాటి రేగ: మండలంలోని కందివలస యూనిట్ కోనాడ జంక్షన్ వద్ద గల క్లాస్టర్ ఛాలెంజ్ స్కూల్లో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ కొప్పాక లక్ష్మి, ఐసిఆర్‌పి అశ్విని కుమారిలు కషాయాల తయారీపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్రవ జీవామృతం, పేడామృతం, ఇంగువ ద్రావం 200 లీటర్లు చొప్పున తయారు చేయించి ఈ ద్రావల వల్ల పంటలకి కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శర్మ, అగ్రికల్చర్ ట్రైనర్ శంకర్, క్లాస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

స.హ చట్టం వారోత్సవాలు

నెల్లిమర్ల: మండలంలో వారం రోజుల పాటు సమాచార హక్కుచట్టం(సహచట్టం) అధిర్వా వినోత్సవ వేడుకలను నిర్వహించాలని నగర పంచాయతీ కమిషనర్ పి. బాలజీ ప్రసాద్ తెలిపారు. దీనిపై శనివారం కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంచడానికి సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల మూడవ శుక్రవారం సమాచార హక్కు చట్టం దినంగా పరిగణించి సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం కార్యాలయానికి వచ్చు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు.

ప్రజాధనంతో రాజకీయ నేతల విగ్రహాలా?

బొబ్బిలి: ప్రజా ధనంతో రాజకీయ నేతల విగ్రహాలను పెడితే ఊరుకునేది లేదని జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి అన్నారు. జనసేన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మిగారి కోనేరు గట్టు జంక్షన్‌లో బుడా నిధులతో సుందరీకరణ చేసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చర్చ జరుగుతుందన్నారు. ప్రజా ధనంతో రాజకీయ నేతల విగ్రహాలను పెట్టడం సరికాదన్నారు. ప్రపంచంలోనే బొబ్బిలికి మంచి గుర్తింపు తెచ్చిన బొబ్బిలి వీణను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

భూసర్వేను వినియోగించుకోండి

వేపాడ: మండలంలోని పెద్ద గుడిపాలలో శనివారం జరిగిన సమగ్ర భూ సర్వే గ్రామ సభకు డిసిసిబి చైర్మన్ వేలపు వెంకట చిన్న రామ నాయుడు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమగ్ర భూ సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి పొందాలన్నారు. ఈ సభలో తహశీల్దార్ కె. ప్రసన్నకుమార్, మండల సర్వేయర్ అప్పలనాయుడు, ఆర్‌ఐ రామలక్ష్మి, సచివాలయ సర్వేయరు, గ్రామ సర్పంచ్ జె. దేవి, వైస్ సర్పంచ్ పెదనాయుడు పాల్గొన్నారు.

పరిశ్రమలవైపు అడుగులు వేయాలి

నెల్లిమర్ల: ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశ్రమల వైపు అడుగులు వేయడానికి అవసరమైన మెలకువలు పాటించాలని కాండిలా టెక్నాలజీస్ జనరల్ మేనేజర్ పెనుమర్తి సీతారామ అన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థుల ముగింపు చర్చ కార్యక్రమంలో ఆయన 'ఎ జర్నీ ఫ్రమ్ అకాడమియా టు ఇండస్ట్రీ' అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి. కె. మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐ.క్యూ.ఎ.సి డీన్ ప్రొఫెసర్ పి.ఎస్.వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎం ఎల్ ఎన్ ఆచార్యులు, డీన్ డాక్టర్ సస్మిదియాల్, డాక్టర్ దేవికారాణి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారాతో ఆరోగ్యానికి హాని

బొబ్బిలి : నాటుసారాతో ఆరోగ్యానికి ప్రమాదమని సిహెచ్‌సి వైద్యులు రెడ్డి కృష్ణ కుమార్, ఎస్ఇబి సిఐ ఆర్.జైభీమ్ అన్నారు. నాటుసారా వల్ల కలిగే అనారోగ్యం, అనర్థాలపై శనివారం ఎస్ఇబి కార్యాలయంలో గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హానికరమైన రసాయనాలతో నాటుసారా తయారు చేస్తారని, నాటుసారా వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. నాటుసారాకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గంగాధర్, గిరిజనులు, ఎస్ఇబి సిబ్బంది ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

గరివిడి : మండలంలోని గొట్నాంది గ్రామంలో శనివారం ఉదయం ట్రాక్టర్ బోల్తా పడి సారథి వెంకటనారాయణ(55) మృతి చెందాడు. తన సొంత ట్రాక్టర్ పై ఇంటి నుండి జొన్నలు లోడ్ తెచ్చుకోవడానికి వెళుతుండగా సిరిదేవిపురం వెళ్లే మార్గమధ్యంలో మొక్క జొన్న పొత్తులు రోడ్డుపై ఉండడంతో వాటిని తప్పించే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న గెడ్డలో బోల్తా పడింది. దీంతో తలకు బలమైన గాయమై అతను మృతి చెందాడు. ఈ విషాద ఘటన తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. వెంకటనారాయణ వైసిపి గృహసారథిగా పనిచేస్తున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. భార్య కాశీరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గరివిడి ఎస్ఐ దామోదర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం

ప్రజాశక్తి- డెంకాడ

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చింతలవలస సచివాలయం-1లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక కుటుంబం పెద్దగా రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య బాధ్యతను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, ఎంపిడిఒ డిడి స్వరూపరాణి, మోపాడ, డెంకాడ పిహెచ్‌సి వైద్యాధికారులు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డెంకాడ: ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

వేపాడ: మండలంలోని బల్లంకి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలు విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 352 మంది వైద్య సేవలు పొందారు. ఈ శిబిరాన్ని ఎంపిపి దొగ్గ సత్యవంతుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె.రాజు, ఏ.ధరణి, ఎంఎల్‌టిలు, ఇద్దరు సూపర్‌వైజర్లు, సిహెచ్‌ఒలు, ఆశా వర్కర్లు జెడ్‌పిటిసి అప్పలనాయుడు, సర్పంచ్ బలంక లక్ష్మి, వార్డు మెంబర్ బొడ్డు శ్రీను, నూకురెడ్డి తాతారావు, బల్లంకి కనకరావు, తహశీల్దార్ కె.ప్రసన్న కుమార్, ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలో పనుకువలసలో శనివారం తహశీల్దార్ బి. రతన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆ గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న పణుకువలస, సోమిదవలస, గోపాలవలస, జగన్నాథవలస గ్రామాలకు చెందిన 300 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ ఉషారాణి, వైద్యాధికారులు డాక్టర్ మాధవి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ బి దివ్యభారతి, డాక్టర్ స్వరాబ్ పాటేల్, డాక్టర్ ప్రభావతి, డాక్టర్ కిరణ్, సర్పంచులు చందక సత్యనారాయణ, జి వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శులు జి నాగభూషణరావు, మోహన్, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

నెల్లిమర్ల: బొప్పడాంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు పాల్గొని ప్రజల ఆరోగ్య పరిస్థితిలు, చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకట రమణ, వైస్ ఎంపిపిలు సారికి వైకుంఠం నాయుడు, పతివాడ సత్యంనారాయణ, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఎంపిడిఒడి గిడుతూరి రామారావు, తహశీల్దార్ ధర్మ రాజు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని కలిసి అక్కడ జరుగుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలుగుబిల్లి కాశీ విశ్వనాధన్, బీలా వెంకటరావు, చామలపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, ఎ.ఎన్.శర్మ, ఎస్.కోట వార్డు సభ్యుడు మజ్జి శేఖర్, సోషల్ మీడియా కో కన్వీనర్ మామిడి బుజ్జి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

మెరకముడిదాం: గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రతి పేదవాని ఇంటికి వెళ్లి వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని ఇప్పలవలస గ్రామ పంచాయతీలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎస్‌వి రమణరాజు, వైసిపి మండల అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు, ఇప్పలవలస గ్రామ సర్పంచ్ బెహరా రమేష్, ఎంపిటిసి కెంగువ సాంబ మూర్తి, బిళ్ళల వలస సర్పంచ్ వర్మ రాజు, మెరక ముడిదాం వైసిపి నాయకులు కెఎస్ ఆర్కే ప్రసాద్, ఎంపిడిఒ ఎం. రత్నం, తహశీల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కొవ్వొత్తుల ప్రదర్శన

టిడిపి అధిష్టానం పిలుపు మేరకు 'కాంతితో క్రాంతి అనే కార్యక్రమాన్ని శనివారం రాత్రి పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో కొవ్వొత్తులతో టిడిపి నాయకులు నిరసన తెలిపారు. పలు చోట్ల టిడిపి నిరాహార దీక్షలు కొనసాగాయి.

ప్రజాశక్తి- కొత్తవలస

'కాంతితో క్రాంతి' అనే నిరసన కార్యక్రమం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు నిమ్మలపాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ గొంప సత్యవతి ఆధ్వర్యంలో చేపట్టారు.

వేపాడ: మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆదేశాలు మేరకు టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేశారు.

డెంకాడ: మండల కేంద్రంలో టిడిపి నాయకులు కొవ్వొత్తుల నిరసన తెలిపారు. ఊడికలపేట గ్రామంలో శనివారం టిడిపి నాయకులు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, నాయకులు పడాల చిన్నారావు, బూర సూరి బంగారి, బుగత రమణ, వెంకటరావు, చింతపల్లి రామునాయుడు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: శనివారం స్థానిక ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో 108 టెంకాయలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షుడు కరణం విజయ భాస్కరరావు, కార్యదర్శి చింతల చిన్నమ్మతల్లి, ఉపాధ్యక్షుడు పత్తిగుళ్ళ యోగినాయుడు, ఎంపిటిసిలు వసంతల తిరుపతి, పూడి రామినాయుడు, కనిమెరక వెంకటి పాల్గొన్నారు.

గరివిడి: చీపురుపల్లిలో ఉన్న దుకాణాలుకు శనివారం బాబుతో నేను, కరపత్రాలను టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కిమిడి నాగార్జున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ కేంద్రాలతో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం చంద్రబాబు చేసిన నేరమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు, గవిడి నాగరాజు, హారతి సాహూ, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, మీసాల నవీన్, మండల చంటి, సబ్బి సోనియా, రెడ్డి లక్ష్మణ రావు, రేగిడి వాసు, పిన్నింటి సన్యాసి నాయుడు, బుంగ మహేష్, లెంక లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: పట్టణంలోని ఆకుల డిపో వద్ద గొంప కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు, పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్ ఆవరణలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది.

బొబ్బిలి : బొబ్బిలి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బేబినాయన ఆధ్వర్యంలో శనివారం రాత్రి కోటలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. దీనికి ముందు అలజంగి గ్రామం నుండి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు 150 మంది దీక్షలో పాల్గొని సంతకాల సేకరణ చేస్తూ దీక్ష కొనసా గించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, టిడిపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

గజపతినగరం : మండలంలోని పలు గ్రామాల్లో కొవ్వొత్తులతో టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. నాయకులు కరణం శివరామకృష్ణ ఆధ్వర్యాన యువకులు, చిన్నారులు సైతం పాల్గొన్నారు.

భోగాపురం: భోగాపురంలో నేను సైతం బాబు కోసం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.

బొబ్బిలి: కోటలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న బేబినాయన

నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారురాజు, టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సంతకాలను సేకరించారు. కార్యక్రమంలో నాయకులు లోకేష్‌బాబు, కోరాడ సూర్య ప్రకాశరావు, పట్టా రామారావు, సంగం అప్పుడు, దుబ్బక గోపి పాల్గొన్నారు.

విజయనగరం కోట: టిడిపి జిల్లా కార్యాలయం అశోక్‌బంగ్లా వద్ద చేపట్టిన నిరశన దీక్షలు 25వ రోజు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా కొండకరకాం మాజీ ఎంపిటిసి కిలారి సూర్యనారాయణ, సుంకర పేట మాజీ సర్పంచ్ సుంకరి రామనాయుడు, మలిచర్ల నాయకులు టి.రామారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను ఖండించారు. చంద్రబాబు నాయుడు విడుదలైన వరకు దీక్షలు కొనసాగుతాయని తెలిపారుకార్యక్రమంలో పైడిరాజు, శ్రీను, సుంకర పేట, మరిచర్ల, కొండకరకాంకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంతత్వ పాలన

రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్సీ మీసాల గీత అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ కుప్పంలో ఏర్పాటు చేసిన టిడిపి దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ పద్ధతిలో నిరసన తెలిపే హక్కు కూడా రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగికి నివాళి

నెల్లిమర్ల : ఇటీవల కర్నూలు జిల్లా, ఆదోని మండలంలో విద్యా శాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగి, మండలం లెవెల్ అకౌంటెంట్ రమణ(40) పని ఒత్తిడి తాలలేక ఆర్థిక ఇబ్బందులకు లోనై గురువారం మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన మతికి సంతాపం తెలియచేస్తూ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు నివాళులు అర్పించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మేల్కొని సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల మూడు నెలల వేతనాలను విడుదల చేయాలని, మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిబ్బంది ఎ.రామకృష్ణ, భారతి, అచ్చం నాయుడు, గోవిందమ్మ పాల్గొన్నారు.

కాలువ పరిశీలన

భోగాపురం : భోగాపురం గ్రామం మధ్యలో ఉన్న బట్టి కాలువను నీటిపారుదల శాఖ ఎఇ కనక మహాలక్ష్మి శనివారం పరిశీలించారు. గ్రామంలోని దేవుళ్ళు దుకాణం వద్ద బట్టి కాలువకు ఆనుకుని ఉన్న సిమెంట్ రోడ్డు రోజురోజుకు కుంగిపోతుంది. దీనికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ నిర్ణయించింది. ఇటీవలి జరిగిన గ్రామసభలో యువకులు ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. పంచాయతీ తీర్మానం చేసి నీటిపారుదల శాఖ అధికారులకు పంపించినట్లు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నాయుడు తెలిపారు. దీంతో ఆమె వచ్చి పరిశీలించి వెళ్లారు. మాజీ ఉప సర్పంచ్ కొమ్మూరి సుభోషణరావు, సచివాలయం కన్వీనర్లు పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, ఇమ్మిడిశెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

ప్రజాశక్తి - కొత్తవలస

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో డస్ట్ బిన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గృహిణి మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. ఇంటి వద్ద వాడే చెత్తాచెదారంను డస్ట్ బిన్నిలో వేసి పంచాయితీలకు సహకరించాలని కోరారు. పంచాయతీ ఆవరణాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపిపి నీలం శెట్టి గోపమ్మ, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైసిపి మండల అధ్యక్షులు ఒబ్బిన

డెస్ట్‌బిన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

నాయుడు, జేసిఎస్ ఇంచార్జ్ బొంతల వెంకట్రావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, సర్పంచులు పీతల కృష్ణ, భూసాల దేవుడు, సంతపాలెం బి.ఎ.నాయుడు, వెలగల రమణ, వైసిపి నాయకులు మదిన అప్పలరమణ, చిన్నిపాలెం పవన్, రామకృష్ణ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంధి, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి- నెల్లిమర్ల

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి'? అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కార్యక్రమం విధి విధానాలను పార్టీ శ్రేణులకు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయి నుంచి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పేందుకు జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి వస్తున్నాయని వాళ్లకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యులు అంబళ్ళ శ్రీరాములు నాయుడు, జెడ్‌పిటిసి గదల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

సన్యాసినాయుడు, వైసిపి మండల అధ్యక్షుడు చనమల్ల వెంకటరమణ, వైస్ ఎంపిపిలు సారిక వైకుంఠ నాయుడు, పతివాడ సత్యనారాయణ, నాయకులు దంతలూరి జోగి జగన్నాథరాజు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి- రేగిడి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంతరిక్ష వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ మేరకు శనివారం విద్యార్థిని విష్ణు ప్రియను అభినందించారు. రఘు కాలేజీలో జరుగుతున్న వరల్డ్ స్పేస్ వీక్ ప్రోగ్రాంలో భాగంగా 'మన నిత్య జీవితంలో ఇస్రో పాత్ర' పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేగిడి హై స్కూల్ నుంచి ఎనిమిదవ తరగతి విద్యార్థిని డి విష్ణు ప్రియ రెండవ స్థానాన్ని సాధించింది. మూడు జిల్లాల నుండి సుమారు వెయ్యి మంది పైగా విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికార్లు ఎంవి ప్రసాద్ రావు, యరకయ్య, సర్పంచ్ కిమిడి రవిశంకర్, విద్యా కమిటీ చైర్మన్ ఎం రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు వావిలపల్లి లక్ష్మణరావు, జాతీయ అవార్డు గ్రహీత, సైన్స్ ఉపాధ్యాయులు బి. ఉమామహేశ్వరి, బి పాపారావులు విద్యార్థినిని అభినందించారు.

డెంకాడ : మండలంలోని అక్కివరం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయుల శనివారం పాఠశాలలో అభినందనలు తెలిపారు. రఘు ఇంజనీరింగ్ కాలేజీలో వరల్డ్ స్పేక్ వీక్ సెలబ్రేషన్ 2023 నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. కే నిహారికకు ప్రథమ బహుమతి, కేబి ధనుష్‌కు ద్వితీయ బహుమతి, జి స్వాతికి తృతీయ బహుమతి, ఆర్ గీతాకిషోర్‌కు కన్సొలేషన్ బహుమతి వచ్చాయి. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఎస్‌బిఐ సేవా కేంద్రాల వినియోగం పెరగాలి

ప్రజాశక్తి - రామభద్రపురం

విశాఖపట్నం ఎఒ, బొబ్బిలి రీజియన్ పరిధిలో ఉన్న ఎస్‌బిఐ సేవా కేంద్రాల వినియోగం పెరిగేలా అన్ని శాఖల మేనేజర్లు, సిబ్బంది సహకరించాలని బొబ్బిలి రీజినల్ మేనేజర్ అబ్దుల్ హసీబ్ అమీర్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్లు, అధిక బిజినెస్ ప్రతిభ కనబరిచిన సేవా కేంద్ర నిర్వాహకులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాంచ్‌లతో పాటు సేవా కేంద్రాలకు బిజినెస్ టార్గెట్స్ ఉన్నతాధికారులు ఇస్తున్నారని తప్పనిసరిగా అందరూ టార్గెట్స్ కంప్లీట్ చేసి రీజియన్‌కు మంచి పేరు తేవాలని కోరారు. ఈ ఏడాది అర్ధ సంవత్సర ముగింపు కాలానికి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ బ్రాంచ్ పరిధిలో సీఎస్‌పీలకు బహుమతి ప్రదానం చేశారు. దీనిలో భాగంగా స్థానిక రామ భద్రపురం సీఎస్‌పీ సత్యారావు పట్నాయక్ ఉత్తమ అవార్డును అమీర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇతని సేవలకు గాను గత

అవార్డు అందుకుంటున్న సత్యారావు పట్నాయక్

4 సంవత్సరాలుగా పలు దఫాలుగా జిల్లా, ఏవో, రీజియన్, మండల స్థాయిలో అనేక సందర్భాల్లో అవార్డ్స్ అందుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జన సురక్షా పదకాలైన పీఎంఎస్‌బివై, జెజెబివై, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు అర్హులైన ప్రతీ వ్యక్తి చేసుకొని కుటుంబ రక్షణ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐసి మేనేజర్ కళ్యాణ్ తేజేస్వి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి- వేపాడ

మండలంలోని వీలుపర్తి సచివాలయం పరిధిలోని దుంగాడ, చిన్నదుంగాడ, చామలాదేవి అగ్రహారంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి సత్యవంతుడు, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం. కస్తూరి, వైసిపి నాయకులు గోకాడ సత్యనారాయణ, బీల సతీష్, వంటాకు శ్రీను, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుద్యోగి వెంకటరావు, సర్పంచ్ ఎం గంగరాజు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ సన్యాసినాయుడు, ఎంపిడిఒ బిఎస్కేఎన్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి పద్మ, అంగనవాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఎంపిపి సత్యవంతుడును సత్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

ఎంపిపికి సత్కారం

ఎంపిపిగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దొగ్గ సత్యవంతుడును ఎమ్మెల్యే స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక పంచాయతీకి ఇంటికి రెండు చొప్పున డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ శ్రీను, ఎంపిటిసి ఆకుల సత్తిబాబు, యువత అధ్యక్షులు శ్రీను, ప్రత్యేకాధికారి లక్ష్మి నారాయణ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల పిల్లలకు 'ప్రాజెక్టు కితాబ్'

డెంకాడ : పాఠశాల పిల్లలకోసం ఎంవిజిఆర్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు కితాబ్ నిర్వహించి పుస్తకాలను పంపిణీ చేశారు. ఇంజినీరింగ్ కళాశాల ఎఫ్‌వైఎఫ్‌పీ వాలంటీర్లు వివిధ వనరుల నుండి ఉపయోగించిన పుస్తకాలను క్రమం తప్పకుండా సేకరించి కొత్త పుస్తకాల కోసం రీసైక్లింగ్ చేశారు. ఆ తర్వాత వారు 'ప్రాజెక్ట్ కితాబ్' పథకం కింద వివిధ ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు వాటిని పంపిణీ చేశారు. ఇందులో భాగంగా శనివారం చింతలవలస, చెల్లూరు, రీమాపేట, ముడిదాం, గుండాలపేట, బొడ్డవలస, ఆకులపేట, చిట్టి గుంకలం ప్రభుత్వ పాఠశాలల్లోని 320 మంది విద్యార్థులను గుర్తించి, డాక్టర్ పివిజి రాజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 'సర్వ్ ది నీడ్ అండ్ సర్వ్ ది కాజ్' అనే నినాదంతో, లబ్ధిదారులందరికీ 1500 నోటు పుస్తకాలు, ఇతర స్టేషనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ పి.రంగరాజు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎస్. మోహన్ కుమార్, ఎఫ్‌వైఎఫ్‌పి కన్వీనర్ కె. సత్యనారాయణ రాజు, ఎంఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జివిఎస్‌ఎస్ సుబ్బారావు, ప్రొఫెసర్ జి. ఆంజనేయులు, పాల్గొన్నారు.

Government of Andhra Pradesh
APEWIDC.,Vizianagaram Division

NIT NO.EE/DB/ 11 to 12/2023-24 dt. 06.10.2023.

Tenders invited from Registered Civil Contractors for NIT No. EE/DB/ 11 to 12 dt. 06.10.2023 for 2 Works at various places from Rs.3.50 Lakhs to 6.50 lakhs.

Last date for receipt of Tenders 16.10.2023 up to 4.00 PM. Note:- for further details can be viewed at http// Tender "e"procurement.gov.in or Contact: 8008102811.

D.V.N. Murthy, Executive Engineer
APEWIDC., Vizianagaram.

మహారాజశ్రీ స్పెషల్ మొబైల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (మొబైల్)
O.S.No 288/2022

Between:
శ్రీ పెండ్యాల శ్రీనివాసరావు, S/o సత్యనారాయణ, హిందూ, ప్రొఫెసర్, మేథ్‌మెటిక్స్, నారాయణ కాలేజ్, హైదరాబాద్, మేడిపల్లి ....వాది
And:
1) శ్రీ లక్ష్మి గణపతి ఎస్టేట్, RC No:45/2007, రిప్రజెంటీడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ ములుగూరి రాఘవేంద్ర ప్రసాద్ S/o లక్ష్మీ నారాయణ నూజివీడు గ్రామం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్
2) శ్రీ కొవ్వూరి సత్తిరెడ్డి
3) ది డైరెక్టర్, విశాఖపట్నం అర్బన్ డెవెలప్‌మెంట్ అథారటీ, విశాఖపట్నం.
.......ప్రతివాదులు

పై నెంబరు దావాలో 1,2 ప్రతివాదులు నోటీసు తీసుకోనకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టువారు సదరు ప్రతివాదులకు ఈ పేపరు ప్రకటన ద్వారా **తేది :12/10/2023 నిమిత్తము ఉదయం గం|| 10-30 ని||లకు** స్వయంగా గాని, వకీలు ద్వారాగాని పైన తెలిపిన వారు కోర్టులో హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా ప్రతివాదికి తెలియజేయడమైనది.

By Court Order

GNVS Raghavendra Rao
Advocate, Vizianagaram